# పశు సంవర్ధనం

## చేపల పెంపకం

1. చేపల మాంసంలో ఉండే మాంసకృత్తులు శాతం?

జ. 15 – 25

2. చేప మాంసంలో లభించే ముఖ్యమైన ఆహార పదార్థాలు?

జ. ప్రొటీనులు

3. చేప మాంసంలో ఉండే విటమిన్‌లు ?

జ. ఎ, డి

4. చేప మాంసంలో ఉండే కొవ్వు ఆమ్లాలు?

జ. అసంతృప్త కొవ్వు ఆమ్లాలు

5. ఎక్కువ జీవ ప్రామాణిక విలువ కలిగిన జీవులు?

జ. చేపలు

6. మంచినీటి చేపలు?

జ.

| శాస్త్రీయ నామం | సామాన్య నామం |
| --- | --- |
| 1. కట్లకట్ల | బొచ్చె |
| 2. లేబియో రోహిట | రోహు, ఎర్రగండు |
| 3. సిర్రినస్ మృగేలి | ఎర్రమోసు |
| 4. ఎనబాస్ సరోవ | – |
| 5. సిప్రినస్ కార్పియో | పెద్దబొచ్చె |
| 6. వాలుగ అట్టు | వాలుగ |
| 7. టిలాపియ మొసాంబికస్ | – |
| 8. చెన్న పంక్టేట | మట్టగిడస |

7. సముద్రపు చేపలు?

జ.

| శాస్త్రీయ నామం | సామాన్య నామం |
| --- | --- |
| 1. రాస్ట్రిల్లజర్ కనగుర్తా | కనగుర్త |

SAKSHI

| | |
|---|---|
| 2. సార్డినెల్లా లాంజిసెప్స్ | నూని కావల్లు |
| 3. హార్పోడాన్ నెహీరియస్ | వానమట్ట |
| 4. హిల్సా హిల్సా | పొలస |
| 5. లాక్టేరియస్ లాక్టేరియస్ | సుడుము |
| 6. స్కోలియోడాన్ | సొర |
| 7. ట్రైక్యూరస్ లెప్ట్యూరస్ | సావల్లు, రిబ్బను చేప |

8. జీవావరణంలో మార్పులేకుండా, ఒకే పరిమాణంలో ఉండే, ఒకే రకమైన చేపను అధిక సంఖ్యలో పెంచడాన్ని ఏమంటారు?

జ. మత్స్య సంవర్ధనం

9. వ్యవసాయదారుల మొదటి పంట?

జ. వరి

10. వ్యవసాయ దారుల రెండో పంట?

జ. చేపల పెంపకం

11. మత్స్య పరిశ్రమలోని దశలు?

జ. 1. ప్రజననము లేదా గుడ్లు సేకరించుట 2. గుడ్లను పొదుగుట – చేపలను పెంచుట

12. చేపలు ఎటువంటి నీటిలో గుడ్లు పెడతాయి?

జ. ప్రవహించే నీటిలో

13. చేపలు గుడ్లు పెట్టే కాలం?

జ. వానాకాలం

14. వానాకాలం ముందు గుడ్లను పెట్టే పెద్ద చేపలను కుంటల్లోకి వదులుతారు. ఈ చేపలనేమంటారు?

జ. బ్రీడర్స్

15. అప్పుడే గుడ్ల నుంచి బయటకు వచ్చిన చిన్న చేపలను ఏమంటారు?

జ. స్పాన్

16. చేపల పెంపకంలో పెద్ద చేపలను ప్రత్యేకంగా నిర్మించిన గదుల్లో కృత్రిమంగా పెద్ద ఎత్తున గుడ్లను పెట్టేటట్లు చేసే పద్ధతి?

జ. కృత్రిమ ప్రజననం

17. గుడ్లు పెట్టే మగ, ఆడ చేపలకు ఎక్కించే స్రావం?

జ. పీయూష గ్రంధి స్రావం

18. చేపలకు పీయూష గ్రంధి స్రావాన్ని ఎక్కించడానికి కారణం?

జ. ఆడ చేపల్లో అండాలు, మగ చేపల్లో శుక్రకణాల అభివృద్ధికి

19. మగ చేపల నుంచి విడుదలైన శుక్లాన్ని ఏమంటారు?

జ. మిల్ట్

20. చేపల రకాలను బట్టి నిర్మించే తటాకాలు?

జ. నర్సరీ, రియరింగ్, స్టాకింగ్ తటాకాలు

21. తటాకాలు ఏ ఆకారంలో ఉండాలి?

జ. దీర్ఘచతురస్రాకారం

22. నర్సరీ తటాకం లోతు ఎంత ఉంటుంది?

జ. 1.2 నుంచి 1.5 మీటర్లు

23. నర్సరీ తటాకం విస్తీర్ణం?

జ. 0.02 నుంచి 0.08 హెక్టార్లు

24. నర్సరీ తటాకంలో పెంచే చేప సైజు ఎంత ఉండాలి?

జ. 5.6 – 30 మి. మీటర్లు

25. రియరింగ్ కుంట లోతు?

జ. 2 మీటర్లు

26. రియరింగ్ కుంట విస్తీర్ణం?

జ. 0.1 హెక్టారు వరకు

27. రియరింగ్ కుంటలో పెంచే చేప సైజు?

జ. 30 నుంచి 100 మిల్లీ మీటర్లు

28. స్టాకింగ్ కుంట లోతు?

జ. 2.5 మీ

29. స్టాకింగ్ కుంట విస్తీర్ణం?

జ. 20 హెక్టార్లు

SAKSHI

30. స్టాకింగ్ కుంటలో చేపసైజు ఎంత ఉండాలి?

జ. 100 మి.మి నుంచి పూర్తి సైజు వరకు

31. చేపల క్షేత్రం ఆర్థిక స్థితి దేనిమీద ఆధారపడి ఉంటుంది?

జ. కుంట నిర్మించే ప్రదేశం మీద

32. చేపల తటాకం నిర్మాణానికి అనువైన నేల?

జ. రేగడి నేల

33. కుంటలను ఏ కాలంలో నిర్మించడం మంచిది?

జ. వేసవి కాలం

34. హెక్టారుకు ఎంత స్పాన్‌ను నర్సరీ కుంటల్లో పెంచితే మంచిది?

జ. 1 లేదా 2 మిలియన్లు

35. ఓ కుంట ఎన్ని చేపలను పోషించగలదో దాన్ని ఏమంటారు?

జ. క్యారియింగ్ కెపాసిటీ ఆఫ్ పాండ్

36. స్పాన్‌కు ఇవ్వవలసిన ఆహారం?

జ. ఆయిల్ కేక్, వరి తవుడు

36. జీవశాస్త్రీయ పద్ధతి ద్వారా కుంటలోని కలుపు మొక్కలను తొలగించడంలో ఉపయోగపడే చేపలు?

జ. టిలాపియా మోసాంబికా, సిప్రినస్ కార్పియో

37. ఏ కుంటల్లో చేపలను మార్కెట్‌లో అమ్మే సైజుకు పెంచుతారు?

జ. స్టాకింగ్ కుంటల్లో

37. చేపలకు వేటి వల్ల వ్యాధులు సంక్రమిస్తాయి?

జ. ప్రోటాజోవన్లు, క్రస్టేషియన్లు, టేప్‌వర్మ్‌లు, బాక్టీరియా, వైరస్

38. చేపల వ్యాధులను కలిగించే పరాన్న జీవులకు మాధ్యమిక అతిథేయి?

జ. నత్త

39. చేపలను రవాణా చేసే ముందు వాటిని ఏ నీటిలో కడగాలి?

జ. క్లోరిన్ నీటిలో

40. చేపలను రవాణా చేసేటపపుడు వాటిని ఏ నిష్పత్తిలో ఐస్ డబ్బాల్లో ఉంచాలి?

జ. 1 : 1

41. చేపలను విషపూరితం చేసే బాక్టీరియా?

జ. క్లాస్ట్రీడియం బొటులినం

42. కుంటల్లో ఒకే రకం చేపలను పెంచే పద్ధతి?

జ. మోనోకల్చర్ పద్ధతి

43. కుంటల్లో ఒకటి కంటే ఎక్కువ చేపల రకాలను పెంచితే దానిని ఏమంటారు?

జ. పాలికల్చర్ లేదా కంపోజిట్ కల్చర్

44. కృత్రిమ ప్రజననలో గుడ్లను పొదగడానికి ప్రత్యేకమైన ఏర్పాటు?

జ. ఇంక్యుబేటర్

## పట్టు సంవర్ధనం

1. మల్బరి చెట్లను పెంచడం, గుడ్లను సేకరించడం, గొంగళి పురుగులను పెంచడం, కుకూన్లను ఉత్పత్తి చేసి చివరకు పట్టు దారాలను ఉత్పత్తి చేయడాన్ని ఏమంటారు?

జ. పట్టు సంవర్ధనం

2. పట్టు పరిశ్రమలో ముఖ్య కార్యక్రమం?

జ. మల్బరీ చెట్లను పెంచడం

3. పట్టు పురుగులు వేటిని తింటాయి?

జ. మల్బరీ ఆకులను

4. చైనాలో పట్టు పరిశ్రమ ఎప్పుడు ప్రారంభమైంది?

జ. క్రీ.పూ.2,600

5. పట్టు పరిశ్రమలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్న దేశాలు?

జ. జపాను, చైనా

6. పట్టు పరిశ్రమలో మన దేశం స్థానం?

జ. మూడు

7. శస్త్రచికిత్సలో గాయాలు కలిపి కుట్టడానికి, గాలి గుమ్మటాలు, బెలూన్‌లు తయారు చేయడానికి ఏ దారాలు ఉపయోగిస్తారు?

జ. పట్టు దారాలు

SAKSHI

8. పట్టు పరిశ్రమను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం స్థాపించిన సంస్థ?
జ. కేంద్రీయ పట్టు పరిశ్రమ సంస్థ

9. మన దేశంలో సిల్కును ఉత్పత్తి చేసే ముఖ్య రాష్ట్రం?
జ. కర్ణాటక

10. మన రాష్ట్రంలో పట్టు ఉత్పత్తి చేసే ముఖ్య కేంద్రాలు?
జ. అనంతపూర్, విశాఖపట్నం

11. పట్టు పురుగులో పట్టు ఉత్పత్తి చేసే గ్రంథులు?
జ. పట్టు గ్రంథులు

12. పట్టు పురుగులు ఏ ప్రౌఢజీవి గొంగళి పురుగులు?
జ. 'బోంబెక్స్‌మోరి' అనే పట్టు మాత్

13. సీతాకోకచిలుక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు దాని రెక్కలు ఎలా ఉంటాయి?
జ. నిటారుగా

14. రెక్కలు అడ్డంగా ఉంటే అది ఏ జీవి?
జ. మాత్‌లు

15. పట్టు పురుగులోని లాలాజల గ్రంథులు ఏ గ్రంథులుగా మార్పు చెందాలి?
జ. సిల్కు గ్రంథులు

16. పట్టులోని రకాలు?
జ. మల్బరీ పట్టు, టాసార్, ఈరీ, మూంగా పట్టులు

17. మల్బరీ ఆకుల మీద పట్టు మాత్ ఎన్ని గుడ్లు పెడుతుంది?
జ. 300 నుంచి 500

18. గొంగళి పురుగులు మల్బరి ఆకులను తిని మాత్‌లుగా మారడానికి ఎంతకాలం పడుతుంది?
జ. 1 నెల

19. గొంగళిపురుగు కవచంలో రంధ్రం చేసుకుని బయటకు వచ్చి, పాత కవచాన్ని వదిలి కొత్త కవచం ఏర్పాటు చేసుకోవడాన్ని ఏమంటారు?
జ. నిర్మోచనం

SAKSHI

20. పట్టు పురుగు ఎన్నిసార్లు నిర్మోచనం జరుపుతుంది?
జ. 4

21. పెరగడం పూర్తి అయ్యాక, గొంగళి పురుగు శరీరం చుట్టు పట్టు దారాలతో ఏర్పరచుకునే కోశం?
జ. కుకూన్

22. కుకూన్ ఏర్పడే దశ ?
జ. ప్యూపాదశ

23. పట్టులో ఉండే ప్రొటీన్?
జ. ఫైబ్రోయిన్

24. కుకూన్ పూర్తయిన తర్వాత 48 గంటల్లో గొంగళి పురుగులు మార్పు చెంది మాత్‌గా ఏర్పడటం?
జ. రూపవిక్రియ

25. కుకూన్లని ఎండబెట్టి వాటి నుంచి పట్టు తీయడం కోసం వాటిని ఎక్కడికి పంపుతారు?
జ. రీలింగ్ యూనిట్లకు

26. పట్టు పరిశ్రమలో లార్వాలకు వ్యాధిని కలగజేసే ఏక కణజీవి?
జ. పెబ్రయిన్

27. టస్సార్ పట్టు ఏ పట్టు పురుగు నుంచి లభిస్తుంది?
జ. అంధీరియా పాంపియా

28. ఆటవిక జాతివారు సంప్రదాయ పద్ధతిలో పెంచే పట్టు పురుగులు?
జ. టస్సార్

29. ఈరీ పట్టు పురుగు శాస్త్రీయ నామం?
జ. అట్టాకస్ సింధియా

30. ఈరీ పట్టు పురుగు ఆహారం?
జ. ఆముదం, కసావా, బొప్పాయి, గులార్ ఆకులు

31. మూంగా పట్టు ఏ పట్టు పురుగు నుంచి లభిస్తుంది?
జ. థియోఫిలా రెలిజియోసా

32. ఎక్కువ నాణ్యత కలిగిన పట్టు?
జ. మల్బరీ పట్టు

33. యూజీ ఈగ వేటిని సంహరిస్తుంది?

జ. పట్టుపురుగు

# కోళ్ల పెంపకం

1. కోడి ఏ ప్రజాతికి చెందింది?

జ. గాలస్ ప్రజాతి

2. గుడ్ల కోసం పెంచే కోళ్లను ఏమంటారు?

జ. లేయర్స్

3. మాంసం కోసం పెంచే కోళ్లను ఏమంటారు?

జ. బ్రాయిలర్స్

4. పౌల్ట్రీ పరిశ్రమ కిందకు వచ్చే పక్షులు?

జ. కోళ్లు, బాతులు, టర్కీ కోళ్లు

5. లేయర్ పక్షులు, బాయిలర్ పక్షుల పిల్లలను సరఫరా చేసే వాణిజ్య సంస్థలను ఏమంటారు?

జ. హేచరీస్

6. కృత్రిమ పద్ధతిలో గుడ్లను వేటిలో పొదుగుతారు?

జ. గుడ్ల ఇన్క్యుబేటర్

7. దేశీయ పక్షి రకాలు?

జ. ఆసిల్, చిట్టగాంగ్, ఘాగుస్

8. భారతదేశంలోని విదేశీ పక్షుల రకాలు?

జ. మెడిటరేనియన్, అమెరికా, ఇంగ్లిష్ రకాలు

9. గుడ్లు పెట్టడానికి మేలైన కోడి?

జ. మెడిటరేనియన్

10. మంచి మాంసాన్ని ఇచ్చే కోళ్లు?

జ. ఇంగ్లిష్ రకం

11. అమెరికన్ రకం కోళ్ల గుడ్లు ఏ రంగులో ఉంటాయి?

జ. బూడిద

12. కోళ్ల పెంపకంలో ముక్క కొనను కత్తిరించడాన్ని ఏమంటారు?

జ. డీబీకింగ్

13. బ్రాయిలర్ పక్షులను మాంసం కోసం ఎన్ని వారాలు పెంచుతారు?

జ. 8 – 10 వారాలు

14. ప్రతి బ్రాయిలర్ పక్షి 10 వారాల వయస్సులో 3 కిలోల ఆహారాన్ని తిని, ఎంత వరకు తన శరీర బరువు పెంచుకుంటుంది?

జ. 2 కిలోలు

15. పక్షి పెరుగుదలలో కొంత ఆహారాన్ని జంతు ప్రొటీన్‌గా మార్చగలిగే శక్తిని ఏమంటారు?

జ. ఫీడ్ కన్వర్షన్ కెపాసిటి

16. కోళ్ల పరిశ్రమలోని పక్షులు సాధారణంగా గురయ్యే బాక్టీరియా వ్యాధులు?

జ. కోళ్ల కలరా, కొరైజాల్, సాల్మొనిలోసిస్

17. కోళ్లలో సాధారణంగా వ్యాపించే వైరస్ వ్యాధులు?

జ. కోళ్ల మశూచి, కొక్కెర వ్యాధి

18. పక్షుల బాహ్య శరీరంపై వ్యాధులను కలుగజేసే బాహ్య పరాన్న జీవులు?

జ. కోళ్లమైట్, ఈగలు, పేనులు

19. పక్షుల శరీరంలో వ్యాధులను కలుగజేసే అంతర పరాన్నజీవులు?

జ. ఏలికపాములు, బద్దె పురుగులు, కాక్సిడియోసిస్

20. కోళ్లకు కావాల్సిన మాంసకృతుల శాతం?

జ. 20

21. కోళ్లకు ఉపయోగించే మందులు?

జ. సల్ఫా మందులు

SAKSHI

# ఆవు, గేదెల ప్రజననం

1. పెరుగుదల, శరీరాభివృద్ధికి కావాల్సిన మాంసకృతులు, ప్రొటీనులు, పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు పాలలో ఉంటాయి. కాబట్టి పాలు?

జ. సంపూర్ణ ఆహారం

2. పాశ్చాత్య దేశాల్లో వేటిపాలను ఎక్కువగా వాడతారు?

జ. ఆవుపాలు

3. పాలు పితకడం, వెన్న, నెయ్యి, పెరుగు, జున్ను వంటి పదార్థాలు తయారు చేసే పనులు?

జ. డెయిరీ పనులు

4. వ్యవసాయదారులు అనుబంధ పరిశ్రమగా ఏ పరిశ్రమను నిర్వహిస్తారు?

జ. పాడి పరిశ్రమ

5. పాల ఉత్పత్తిని పెంచడానికి భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం?

జ. ఆపరేషన్ ఫ్లడ్ లేదా వైట్ రెవల్యూషన్

6. దేశీయ పశువులు రోజుకు ఎన్నిలీటర్ల పాలిస్తాయి?

జ. 1 లేదా 2 లీటర్లు

7. ఇతర దేశాల్లో ఉండే జెర్సీ(ఇంగ్లండ్), హలిస్టిన్(డెన్మార్క్) జాతులు రోజుకు ఎన్ని లీటర్ల పాలిస్తాయి?

జ. 20 నుంచి 30 లీటర్లు

8. జెర్సి, హలిస్టీన్ ఎద్దులను తెచ్చి దేశీయ ఆవులతో సంపర్కం జరపగా, పుట్టిన సంకరజాతి ఆవులు రోజుకు ఎన్ని లీటర్ల పాలిస్తాయి?

జ. 8 నుంచి 20 లీటర్లు

9. ఒకే జీవికి చెందిన రెండు జాతుల మధ్య జరిగే సంపర్కాన్ని ఏమంటారు?

జ. సంకర ప్రజననం లేదా బాహ్య ప్రజననం

10. సంపర్కానికి ఎద్దులు, ఆవులు సరైన శారీరక స్థితిలో ఉండే స్థితి?

జ. 'ఎద'

11. ఓ ఆవు ఈనడానికి ఎంతకాలం పడుతుంది?

జ. 2 సంవత్సరాలు

SAKSHI

12. ఓ ఆవు తన జీవితకాలంలో ఎన్ని దూడలను కంటుంది?
జ. 8 నుంచి 10

13. ఎద్దుల శుక్లాన్ని ఏ ఉష్ణోగ్రత వద్ద నిల్వచేస్తారు?
జ. $-196^0$ సెంటిగ్రేడ్లు

14. ఎద్దుల శుక్లాన్ని ఏ ద్రావణంలో గడ్డ కట్టించి నిల్వచేస్తారు?
జ. నత్రజని ద్రావనం

15. నత్రజని ద్రావణంలో గడ్డ కట్టించి నిల్వ ఉంచిన శుక్రకణాలు చైతన్యవంతంగా ఉండే కాలం?
జ. 10 నుంచి 12 సంవత్సరాలు

16. నిల్వ ఉంచిన శుక్లాన్ని గది ఉష్ణోగ్రతకు వేడి చేసి ఆవుల్లో ప్రవేశపెట్టడం ద్వారా గర్భం వచ్చేటట్లు చేయడాన్ని ఏమంటారు?
జ. కృత్రిమ గర్భధారణ

17. ఓ ఎద్దు నుంచి లభించే శుక్లంతో ఎన్ని ఆవులను గర్భధారణ చేయవచ్చు?
జ. 3,000

18. ఆవు వేడి లేదా ఎదలో ఉన్నప్పుడు అండాన్ని విడుదల చేయడాన్ని ఏమంటారు?
జ. అండోత్పత్తి

19. ఓ ఆవు నుంచి ఎక్కువ అండాలను విడుదల చేయించడానికి ఆవులకు ఎక్కించే హార్మోన్?
జ. సీరమ్ గొనాడోట్రోపిన్

20. సీరం గొనాడోట్రోపిన్ హార్మోన్‌ను దేని నుంచి సేకరిస్తారు?
జ. గర్భంతో ఉన్న ఆడ గుర్రాల రక్తం నుంచి

21. ఓ ఆవు నుంచి ఎక్కువ అండాలను విడుదల చేయించడాన్ని ఏమంటారు?
జ. సూపర్ ఓవ్యులేషన్

22. ఫలదీకరణం తర్వాత పిండాలను బయటకు తీసి ఇతర ఆవుల్లో ప్రవేశపెడతారు. ఈ ఆవులను ఏమంటారు?
జ. కారియర్ ఆవులు

23. కారియర్ ఆవుల్లో పిండాలు దూడలుగా ఎదిగే పద్ధతి?
జ. పిండమార్పిడి పద్ధతి

24. పిండమార్పిడి పద్ధతి వల్ల ఓ ఆవు ఒకే సంవత్సరంలో ఎన్ని దూడలను ఉత్పత్తి చేస్తుంది?

జ. 4 లేదా 5

25. ప్రస్తుతం కృత్రిమ గర్భధారణ తర్వాత పిండాలను సేకరించి ఏ ఉష్ణోగ్రత వద్ద గడ్డ కట్టించి నిల్వ ఉంచుతారు?

జ. $-196^0$ సెంటిగ్రేడ్లు

26. గేదెలో ఆవు పాలకంటే ఏ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి?

జ. కొవ్వు పదార్థాలు

27. మనదేశంలో గేదెల జాతులు?

జ. ముర్రా, భద్వారి, జఫ్రాబాడి, సుర్తి, మేష్ణ, నాగ్‌పూరి, నీలిరావి

28. భారత ప్రభుత్వం ఎక్కువ పాలనిచ్చే గేదెజాతిగా దేన్ని గుర్తించింది?

జ. ముర్రాజాతి

29. ముర్రాజాతి గేదెలు సంవత్సరానికి ఎన్ని లీటర్ల పాలిస్తాయి?

జ. 1,800 – 2,200 లీటర్లు